నెహ్రూలాంటి వాళ్ళుకూడా ఒప్పుకుంటే, యీనాడు కుంబ్రా స్వతంత్ర అభ్యర్థిగా నిల బడుతున్న కారణాన్ని అంబేద్కర్ దృష్టిలో చులకనై పోవటంసింబేనా? యీనిక్షంగా చెప్పాకో తక్క పెద్దలెందరో ఏదో ఒక కారణంచేత స్వతంత్రగా ఎన్నికల్లో పోటీ చేసినంత మాత్రంలో యోగ్యతలేని పక్షాన స్వతంత్రు లతోబాటు వీరు అంబేద్కర్ విమర్శనలకు గురి కావల్సిందేనా?

పార్టీలు నిలబెట్టే స్థానిక అభ్యర్థుల తాలూకు పాతచిత్రాల్లోని లోపాల్ని గమనించే మరాఠా వ్యక్తులు యీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అంబేద్కర్ తెలుసుకో వట్టుంది. స్వార్థపరులు సృష్టించే పార్టీ ఎన్ని వాద్యుల్లో, యిప్పటికే ఎంతోమంది సమర్థులు యిరుక్కుపోయి వారి స్వశక్తుల్ని చంపేసు కున్నారు. ఇంకా యీ దౌర్జన్యం మిగతా వారి మీదకూడానా?

అయితే, స్వతంత్రుల్ని ఎన్నుకొనే టప్పుడు తరగతుల్ని ఏరాలి, రకాల్ని పరీక్షం చాలి. చదువురాని పలుకుబడిగల స్వార్థపరులు, పార్టీ టిక్కెట్లు దొరకని మనోవేకం చేత భక్తులు, అహంభావ ఆశపోతులు స్వతంత్రుల్లో లేకపోలేదు! విమర్శించేటప్పుడు విచక్షణ చెయ్యాలి. మినహాయింపుల్ని, ఓటింపుల్ని జాగ్రత్తగా అవలంబించాలి. అంతేగాని కేవలం స్వతంత్రులు కదా అని అందరికీ ఒకటే టోపీ పెట్టేదామంటే ప్రజలేమంత మూర్ఖులా?

స్కెచ్

# పరీక్ష నెగ్గిన మాలతి

కొమ్మూరి వేణుగోపాలరావు

గదంతా అగరువత్తుల పరిమళంతో, ఫిలిప్స్ బల్బుల కాంతితో నిండిపోయి శోభాయ మానంగా వున్నది. ఒకవైపుల టేబుల్ మీద రకరకాల తినుబండారాలు చక్కగా పళ్లేరా లలో అమర్చబడి చవులూరిస్తున్నాయి.

మరో ప్రక్క మాలతి తలవంచుకుని నిల బడి వున్నది. ఆవేదన ఆమెకళ్ళలో స్పష్టంగా కనిపిస్తూంది. తలయెత్తి గోడనున్న గడియారం వంక విచారంగా చూసింది. పదకొండు కావస్తూంది.

తనను యెందుకలా బాధ పెట్టటం? ఒక్క మాటయినా మాట్లాడించకుండా ముభావంగా కఠినంగా అతను తన సంగతే పట్టనట్లు ఎందుకు ప్రవర్తించాలి! అతను గదిలో ఆమూలా, తను యీమూలానా? తను లోపలికి వచ్చి గంట కావస్తూంది. ఇంకా అలా నిల్చుని వుంది. తనను అలా బాధ పెట్టకపోతే వచ్చి పలుక రించకూడదూ?

మాలతి కళ్లు చెమ్మగిల్లాయి. కనుకొనల్లో నీరు లైటు కాంతిలో తళతళ మెరిసింది. రాను రాను ఆమెలో సహనం సన్నగిల్లింది. తనను యెందుకు పలుకరించకూడదు? లేక తనే పలుక రించాలని భావమా? అతని భావమదే అయితే తనకు సాహసం చాలదు. మాలతి అవతలిపక్క కుర్చీలో కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తున్న సుద ర్శనం వంక చూసింది. అతని ప్రవర్తన చూస్తుంటే తనగోడనే పట్టినట్లులేదు. చదువు కున్నవాడు, అతను ప్రవర్తించవలసిన విధమేనా అది? మరోపావుగంట గడిచింది. మాలతి ఏదో నిశ్చయించుకుని తల యెత్తబోతూంది, అంత లోనే సుదర్శనం కంఠస్వరం వినిపించింది.

"ఎదిగో!"

ఎంతో కఠినంగా, చిరాకుగా అన్నమాట మాలతిని అమితంగా గాయపరిచింది.

"మాలతీ! నీతో ఒక విషయం చెప్పాలి" అదే స్వరంలో అన్నాడు. ఆమె అతనివైపు చూడలేకపోయింది.

"కంగారుపడకు. నీతో ఒక ముఖ్యమయిన విషయం మాట్లాడుతున్నాను. నువ్వంటే నాకు యిష్టంలేదు."

మాలతి త్రుళ్ళిపడింది. తను వింటున్న వెర్రిమాటలు? అతను అనవలసిన మాటలేనా యివి?

"నిజంగా నువ్వంటే నాకు యిష్టంలేదు. ఇష్టంలేని పెళ్ళి చేశారు కట్నంకోసం ఆశించి. నీముందు యీవిషయం చెప్పటానికి జంకనక్క ర్లేదు. ఎందుకంటే యికముందు మన జీవితం

యెలా వుంటుందో ముందుగానే తెలుసుకుంటే మంచిది."

మాలతి కన్నులనుండి అశ్రువులు కారి చెంపలమీదుగా జారిపోతున్నాయి. "మీరంటున్న మాటలు నాకేం అర్థం కావటంలేదు" అన్నది చివరికి.

సుదర్శనం చలించలేదు. "నేనేమీ సంస్కృతం మాట్లాడలేదు. ఇంకో విపులంగా చెప్పమంటే చెప్తాను: ఇప్పుడు కాదు, ఇకముందు కాదు, ఎప్పుడయినా సరే మనం సుఖంగా వుండటం అసంభవం అని గ్రహించాలి" అన్నాడు.

మాలతి చేతుల్తో ముఖం కప్పుకుంది. భర్త చేత అటువంటి మాటలు వినవలసివస్తే ఏ స్త్రీ హృదయం క్షోభించదు!

"అలా అనకండి. నా జీవితం ఏమయిపోవాలి?"

"నాకేం," సుదర్శనం అన్నాడు. "నువ్వు ఏమయితే నాకేం? నిన్ను నాకు బలవంతంగా అంటగట్టినప్పుడు నేను నీవిషయం ఎందుకు పట్టించుకోవాలి? అయినా మన దాంపత్యం సుఖవంతం కాకపోవటానికి మరో కారణం కూడావుంది. నా హృదయం మరొకరి అధీనమయిపోయింది. నీముందు నా రహస్యం వెల్లడి చేసుకోటానికి భయపడవలసిన అవసరం లేదనుకుంటాను."

మాలతి భరించరానిమాట వినవలసివచ్చింది. ఆదిలో నేహంసపాదం. తను కనిన కళలు, ఆశించిన సుఖః వృథా కావలసిందేనా?

"ఏమాలోచించుకున్నావు?"

మాలతి వెక్కి వెక్కి ఏడ్చింది. సుఖవంతంగా గడువవలసిన రాత్రి కన్నీళ్లపాలయిపోతూంది. పద్ధెమిదేళ్ల వయస్సులోగల మాలతి యీ భయంకర పరిణామంచూసి కంపించిపోయింది.

"నన్ను ఏమయినా చేయండి. మిమ్మల్ని విడిచి నేనెక్కడికి పోలేను. నన్ను హింసించకండి" అన్నది ప్రాధేయ పూర్వకంగా.

"లాభంలేదు మాలతీ! ఆ విషయం త్రోసివెయ్యి. నువ్వంటే యిష్టంలేని నాతో వుండి కష్టపడమని కోరటంలేదు నేను. నీ యిష్టం. నీ యిష్టంవచ్చినట్లు చేసుకోవచ్చు. ఇష్టమయితే మీ యింట్లోనే వుండిపో."

మాలతి గిజగిజ లాడింది. "మా యింట్లోనా?"

"ఏం?"

"నేనేం చెప్పగలను? భర్తయింట్లోవుండక పుట్టింట్లో వుంటే లోకం ఏమంటుంది? అడిగినవాళ్లకి నేనేం సమాధానం చెప్పేది?"

"అయితే ఏం చేస్తానంటావు?"

"ఏమంటాను? మీ పంచనే వుంటాను. ఈ దీనురాలిమీద ఆ మాత్రం దయచూపించండి."

"నీ యిష్టం. కాని ఆ యింట్లో నువ్వు నా సతిగా సంచరించలేవు.

మాలతి నిట్టూర్చింది. "మీ యిష్టం దాసీదానిలాగ పడివుండమన్నా వుంటాను"

"నీ యిష్టంవచ్చినట్లు చెయ్యి. కాని ఆ యింట్లో పరిస్థితిలు నీకు అనుకూలంగా వుండక పోవచ్చు. నా కిష్టమయితే మొదట చెప్పానే ఆమెనే..."

అతనామాట పూర్తిచేయకుండానే మాలతి అతని పాదాలమీద వ్రాలిపోయింది. వెక్కి వెక్కి ఏడిచింది.

"అన్నమాటలే అని నన్ను హింసించకండి. దాసీ దానిలానే చూడండి. మిమ్మల్ని విడిచి ఎక్కడను పోతాను"

సుదర్శనం చేతులు మాలతిని సున్నితంగా లేవనెత్తాయి. వింతపడుతూ అతని ముఖంలోకి చూచింది. పూర్వపు కాఠిన్యం లేదందులో. జాలి నిండుకుని ఉంది. పెదిమలమీద చిరునవ్వు మొలకరించింది.

"లే మాలతీ" అంటూ అక్కున చేర్చుకున్నాడు సుదర్శనం. మాలతికి ఏదో లోకంలోకి పోయినట్లు అనిపించింది. భర్తను ఏమీ అడగలేక ప్రశ్నార్థకంగా చూసింది.

"నేను యింతకుముందు అన్నదంతా వట్టిదే మాలతీ! నీ మనస్సు ఎటువంటిదో కనుక్కునేందుకు యుక్తిపన్నాను" అన్నాడు సుదర్శనం. తడారిపోయిన మాలతి పెదవులమీద చిరునవ్వు వెలిసింది. దుఃఖాశ్రువులు ఆనందాశ్రువులుగా మారాయి.